**ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్**

**(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సంస్థ)**



## భారతీ దేశాంతర మాస్టర్స్ డిగ్రీ  పథకం

## Bharati Scheme for Masters Degree Overseas (BS-MDO)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ (ABC) ఆంధ్రప్రదేశ్ లోని బ్రాహ్మణ విద్యార్థుల కోసం 2018-19 సంవత్సరానికి "భారతీ దేశాంతర మాస్టర్స్ డిగ్రీ పథకం"(BS-MDO) ను ప్రవేశపెడుతున్నది. ఈ పథకం క్రింద ఎంపిక చేసిన దరఖాస్తుదారులకు నిర్దిష్ట ప్రక్రియ ననుసరించి ఒకేదఫా ఆర్థిక సహాయంగా నిర్దేశించిన మొత్తము చెల్లించబడుతుంది.

**ఆశయం**

విదేశాలలో మాస్టర్స్ డిగ్రీ చదవడానికై బ్రాహ్మణ విద్యార్థులను ప్రోత్సహించటం.

**పరిధి**

2018-19 సంవత్సరానికి విదేశాలలోని పేరుగాంచిన విద్యాసంస్థలలో ఏదైనా మాస్టర్స్ డిగ్రీ కోసం ప్రవేశం సాధించిన ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం 13 జిల్లాలలోని విద్యార్థులకు లేదా విదేశీ విశ్వవిద్యాలయాలతో అనుసంధానించ బడిన ఏదేని కోర్సులు చివరి సంవత్సరం చేసే (పూర్వభాగం భారతదేశంలో పూర్తిచేసిన) విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది.

**అర్హత**

- విద్యార్థి, అతని / ఆమె తల్లిదండ్రులు ఇద్దరూ బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందినవారై వుండి, తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్ లో నివసిస్తూ వుండాలి.
- తల్లిదండ్రుల / సంరక్షకుని వార్షిక ఆదాయం రూ.6,00,000/- (ఆరు లక్షల రూపాయలు మాత్రమే) మించరాదు.
- 2018-19 సంవత్సరానికి విదేశాలలో పేరుగాంచిన విద్యాసంస్థలో కనీసం 12 నెలల వ్యవధి గల ఏ మాస్టర్స్ డిగ్రీ కోర్సులోనైనా ప్రవేశం సాధించి వుండాలి **లేదా** విదేశీ విశ్వవిద్యాలయాలతో అనుసంధానించ బడిన భారత దేశ వృత్తివిద్యా కోర్సు చివరి సంవత్సరం చేస్తూ వుండాలి.
- ఇంతకు ముందే ఈ ప్రయోజనం వినియోగించుకున్న విద్యార్థులు అర్హులు కారు
- ఇదే ప్రయోజనం కోసం మరియే ఇతర ప్రభుత్వ పథకం క్రిందగాని అతడు / ఆమె ఎలాంటి సొమ్ము తీసుకునివుండరాదు.

**దరఖాస్తు ప్రక్రియ**

- అర్హులైన విద్యార్థులు నిర్ణీత నమూనాలో తమ దరఖాస్తులను ఆన్ లైన్ లో పూరించి సమర్పించాలి.(www.andhrabrahmin.ap.gov.in)
- దరఖాస్తుదారులు ఈక్రింది డాక్యుమెంట్ల స్కాన్ చేసిన ప్రతులను (ఒక్కొక్కటి గరిష్ఠంగా 250 kb సైజులో pdf ఫార్మాట్ లో) అప్ లోడ్ చేయాలి :
    - విద్యార్థి ఆధార్ కార్డు
    - అర్హత గల ప్రభుత్వ అధికారి (ఎం.ఆర్.ఓ / రెవెన్యూ ఇన్ స్పెక్టరు) జారీ చేసిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు ఒకే pdfలో
    - ఎస్.ఎస్.సి. తో పాటు క్వాలిఫైయింగ్ డిగ్రీ సర్టిఫికేట్ లు ఒకే pdfలో
    - ఆంధ్రాబ్యాంకు లేదా స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా లోని పొదుపు ఖాతా పాస్ పుస్తకం (ఖాతా తప్పనిసరిగా దరఖాస్తుదారుని పేరు మీదనే వుండాలి)
    - పాస్ పోర్టు సైజు ఫోటోగ్రాఫ్ (50 kb లోపు jpeg ఫార్మాట్ లో)
    - విదేశాలలో ఏదైనా మాస్టర్స్ డిగ్రీ కోసం పేరుగాంచిన ఏ విద్యాసంస్థలోనైనా ప్రవేశం పొందినట్లు, ఫీజు చెల్లించినట్లు ఋజువు లేదా రెండు విశ్వవిద్యాలయాల అనుసంధాన పత్రము (వృత్తివిద్యా కోర్సు చివరి సంవత్సరం విదేశాలలో చదువుటకు)
    - పాస్ పోర్టు, వీసా, ఎయిర్ టికెట్, ఫారం-ఐ20 ల కాపీ ఒకే pdfలో
    - తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.6.00 లక్షలకు మించరాదు
    - వార్షిక ఆదాయం రూ.2.5 లక్షలు మించిన సందర్భంలో తాజా ఆదాయ పన్ను రిటర్న్ కాపీ

అభ్యర్థుల బ్యాంకు అక్కౌంటు కు క్రింద సూచించిన విధంగా ఆర్థిక సహాయం ఆన్ లైన్ లో బదిలీ చేయబడుతుంది:

| **వివరము** | **ఆర్థిక సహాయము** |
|---|---|
| 11 నెలలకు మించి 18 నెలల లోపు వ్యవధి గల ఏదేని విదేశీ కోర్సు అభ్యసిస్తున్నట్లయితే | రూ. 5,00,000/- |
| కనీసం 18 నెలల వ్యవధి గల విదేశీ ఉన్నత విద్య అభ్యసిస్తున్నట్లయితే | రూ. 10,00,000/- |